# సంగ్రహణాత్మక మదింపు - 2 - 2016 - 2017

## ప్రథమ భాష - తెలుగు

## పార్ట్ - ఎ & బి

తరగతి : 7 (మార్కులు : 80) సమయం : 2.45 గం॥

విద్యార్థులకు సూచనలు :

1. విభాగం ఎ, బి రెండూ ఒకేసారి ఇవ్వబడతాయి. విద్యార్థులు ప్రశ్నాపత్రం చదువుకోవడానికి 15 ని॥లు సమయం ఇవ్వాలి.
2. విద్యార్థి విభాగం - ఎకి సంబంధించిన జవాబులు నిర్దేశించిన సమాధాన పత్రంలో వ్రాయాలి.
3. విభాగం - బికి సంబంధించిన జవాబులు అదే సమాధాన పత్రంలోనే రాసి, విభాగం - ఎ సమాధాన పత్రానికి జతచేసి ఇవ్వవలెను.

మార్కులు : 60 పార్ట్ - ఎ

I. **అవగాహన - ప్రతిస్పందన :- (24 మార్కులు)**

క్రింది పద్యాలలో ఒకదానిని పాదభంగము లేకుండా పూరించి, భావం రాయండి. **1x8= 8**

1) కసవుగల దిరవు ............. బృందావనంబునొద౹డచ్చటికిన్

(లేదా)

పుస్తకముల నీవు.............. తెలుగుబిడ్డ.

క్రింది పరిచిత గద్యాన్ని చదివి, ఇవ్వబడిన ప్రశ్నలకు జవాబులు రాయండి. **4 x 1 = 4**

ధర్మక్షేత్రమైన కురుక్షేత్రంలో అతిరధులూ, మహారధులూ ఎందరో కన్నుమూశారు. పద్దెనిమిది అక్షౌహిణీల సేనవున్న కురుపక్షంలో అశ్వత్థామ, కృతవర్మ, కృపాచార్యులు మిగిలారు. ఇటు పాండవులు ఐదుగురు, కృష్ణుడు, సాత్యకి మిగిలారు. ధర్మరాజుకు పట్టాభిషేకం జరిపించారు. అంపశయ్యమీద ఉన్న భీష్మపితామహుడు ఉత్తరాయణ పుణ్యకాలం ప్రవేశించగానే యోగమార్గాన దివ్యలోకాలు చేరాడు.

ప్రశ్నలు :

2. కురుక్షేత్ర యుద్ధం పూర్తయ్యాక పాండవుల పక్షంలో ఎవరెవరు మిగిలారు?
3. పాండవులకు సర్వధర్మాలు బోధించెదెవరు?
4. భీష్ముడు ఏ పుణ్యకాలంలో మరణించాడు?
5. పై పేరా ఆధారంగా ఒక ప్రశ్న తయారుచేయండి.

[ Turn Over...

క్రింది అపరిచిత గద్యాన్నిచదివి, ఇవ్వబడిన ప్రశ్నలకు జవాబులు రాయండి. **4 x 1 = 4**

ఇక్ష్వాకు వంశపురాజులలో దిలీపమహారాజు ప్రముఖుడు. అతడు గొప్ప పరాక్రమవంతుడు. చాలా కాలం ధర్మమార్గంలో రాజ్యాన్ని పాలించాడు. అతని భార్యపేరు సుదక్షిణ. ఆమె గొప్ప పతివ్రత. సార్థక నామధేయురాలు. ఆ రాజదంపతులకు చాలా కాలం వరకు సంతానం కలుగలేదు. దిలీపుడు తనకు ఇంతవరకు సంతానం కలుగకపోవడానికి గల కారణాన్ని తెలుసుకొన దలచాడు. అందుకోసం తన కులగురువైన వశిష్ఠ మహర్షిని సందర్శించాలనుకున్నాడు. ఒకరోజు దిలీపుడు రాజ్యభారాన్నంతా మంత్రులకు అప్పగించి సుదక్షిణాదేవితో కలిసి వశిష్ఠ మహర్షి ఆశ్రమానికి వెళ్ళాడు.

ప్రశ్నలు :

6. దిలీపమహారాజు ఏ వంశానికి చెందినవాడు?
7. దిలీపమహారాజు భార్య పేరేమి?
8. దిలీపమహారాజు కులగురువును సందర్శించడానికి కారణమేమిటి?
9. పై పేరా ఆధారంగా ఒక ప్రశ్న తయారు చేయండి.

క్రింది పరిచిత గేయాన్ని చదివి, ఇవ్వబడిన ప్రశ్నలకు జవాబులు రాయండి. **4 x 1 = 4**

శ్రీలు పొంగిన జీవగడ్డయి
పాలుపారిన భాగ్యసీమయి
వరలినది ఈ భరతఖండము
భక్తి పాడర తమ్ముడా
వేదశాఖలు వెలిసెనిచ్చట
ఆదికావ్యం బలరెనిచ్చట
బాదరాయణ పరమఋషులకు
పాదునుమ్మిది చెల్లెలా!

ప్రశ్నలు :

10. శ్రీలు పొంగిన జీవగడ్డ ఏది?
11. భరతఖండంలో ఏ శాఖలు వెలిశాయి?
12. ఈ గేయం ఎవర్ని సంబోధిస్తూ చెప్పారు?
13. పై గేయ పంక్తుల ఆధారంగా ఒక ప్రశ్నను తయారు చేయండి.

**[ Contd...3**

క్రింది అపరిచిత పద్యాన్ని చదివి, ఇవ్వబడిన ప్రశ్నలకు జవాబులు రాయండి. **4 x 1 = 4**

కష్టపెట్టబోకు కన్నతల్లిమనసు
నష్టపెట్టబోకు నాన్నపనులు
తల్లిదండ్రులన్న దైవసన్నిభులురా
లలితసుగుణజాల తెలుగుబాల

ప్రశ్నలు :

14. దైవసన్నిభులు ఎవరు ?
15. ఎవరి పనులు పాడుచేయకూడదు ?
16. ఈ పద్యం ద్వారా నీవు గ్రహించినదేమిటి ?
17. ఈ పద్యం ఆధారంగా ఒక ప్రశ్న తయారుచేయండి.

## II. వ్యక్తీకరణ - సృజనాత్మకత : - (36 మార్కులు)

ఈ క్రింది ఇవ్వబడిన లఘు ప్రశ్నలకు జవాబులు రాయండి. **2 x 2 = 4**

18. "ఆలోచనం" గేయం పాఠ్యభాగ కవిని గురించి రాయండి.
19. ఆకాశవాణి, దూరదర్శన్‌లలో ఏయే ప్రకటనలు వస్తాయి?

క్రింది ప్రశ్నలలో ఒక్కొక్క దానికి వ్యాసరూపంలో జవాబులు రాయండి. **4 x 8 = 32**

20. బండరాళ్ళను కూడా అద్భుత శిల్పాలుగా మలిచే శిల్పి గొప్పదనాన్ని వివరించండి.

(లేదా)

కులమతాలు లేని సమాజంలో ప్రజలందరూ ఎలా ఉంటారో ఊహించి రాయండి.

21. అతిథి మర్యాద కథ ఆధారంగా మానవులందరూ అలవర్చుకోవలసిన మంచి గుణాలు రాయండి.

(లేదా)

'నిజం నిజం' పాఠ్యభాగంలోని "శీను" గురించి సొంతమాటల్లో రాయండి.

**[ Turn Over...**

22. "ఎందుకు పారేస్తానునాన్నా?" పాఠంలోని కృష్ణుడికి చదువంటే ఎంత ఇష్టమో మీ మాటల్లో రాయండి.

(లేదా)

"ఒకరిమీద ఒకరు ఆధారపడడం" అనేది మన సంస్కృతిలో చాలా గొప్పది. ఎందుకు? దీన్ని వివరిస్తూ రాయండి

23. "తెలుగుభాష" గొప్పదనాన్ని గురించి, 'దేశభాషలందు తెలుగు లెస్స' వంటి నినాదాలు నాలుగు రాయండి

(లేదా)

మీరు చేసిన విహారయాత్రను గురించి మిత్రునికి లేఖ రాయండి.

www.tlm4all.com

Regd. No. : ________ **7-A** Marks : ________

## సంగ్రహణాత్మక మదింపు - 2 - 2016 - 2017
### ప్రథమ భాష - తెలుగు
### పార్ట్ - బి

తరగతి : 7వ (మార్కులు : 20)

| విద్యా ప్రమాణాలు | అవగాహన - ప్రతిస్పందన | వ్యక్తీకరణ - సృజనాత్మకత | భాషాంశాలు | మొత్తం | గ్రేడు |
|---|---|---|---|---|---|
| ప్రశ్నల సంఖ్య | 1 - 17 | 18 - 23 | 24 - 43 | | |
| కేటాయించిన మార్కులు | 24 | 36 | 20 | 80 | |
| పొందిన మార్కులు | | | | | |

విద్యార్థి పేరు : .............................................................. క్రమ సంఖ్య : ..............................

విద్యార్థులకు సూచనలు :

1. ఇవ్వబడిన ప్రశ్నలకు తగిన సమాధానములు బ్రాకెట్లలో గుర్తించండి.
2. విభాగం-ఆ (పార్ట్-బి) కి సంబంధించిన సమాధానాలు ఈ ప్రశ్నపత్రం నందే రాసి విభాగం-అ (పార్ట్-ఎ) కి సమాధాన పత్రమునకు జతచేసి ఇవ్వవలెను.

### III. భాషాంశాలు : (20 మార్కులు)

ఈ క్రింది వాక్యాలలో గీత గీసిన పదాలకు తగిన జవాబు గుర్తించండి. 20 × 1 = 20

24. దేశ గర్వము దీపిచెందెను. (అర్థం గుర్తించండి) ( )
    ఎ) శాంతి బి) కాంతి సి) ఖ్యాతి డి) గౌరవం
25. "సర్వేంద్రియాణాం నయనం ప్రధానం (అర్థం గుర్తించండి) ( )
    ఎ) చెవి బి) నాసిక సి) కన్ను డి) నాలుక
26. ఏ విషయమైన జాగ్రత్తగా పరిశీలించాలి. కాని ............ గా ఉండకూడదు. (వ్యతిరేకపదాన్ని గుర్తించండి) ( )
    ఎ) అజాగ్రత్తగా బి) శ్రద్ధగా సి) రహస్యంగా డి) అశ్రద్ధగా
27. పెద్దలపట్ల గౌరవం కలిగిఉండాలి. ఎవ్వరినీ ............ గా చూడకూడదు. (వ్యతిరేక పదాన్ని గుర్తించండి) ( )
    ఎ) యథాగౌరవం బి) దుఃఖం సి) ప్రతిగౌరవం డి) అగౌరవం

[ Turn Over...

28. విపినాలలో క్రూర జంతువులుంటాయి. అరణ్యాలలో మునులు నివసిస్తారు. (వాక్యాలలో సమానార్థక పదాలను గుర్తించండి) ( )

ఎ) విపినాలలో, క్రూరజంతువులు

బి) విపినాలలో, అరణ్యాలలో

సి) మునులు, జంతువులు

డి) విపినాలలో, మునులు నివసిస్తారు.

29. విత్తం ఉన్నవారికే గౌరవమెక్కువ (పర్యాయపదాలు గుర్తించండి) ( )

ఎ) విగతం, విరించి  బి) విత్తం, వైనం

సి) కష్టం, ధనం  డి) ధనం, సంపద

30. విద్య గలవాడే పరిపూర్ణుడైన వ్యక్తి. (వికృతి పదాన్ని గుర్తించండి) ( )

ఎ) విద్దె  బి) విద్దు  సి) విత్తు  డి) అవిద్య

31. చెడుకు వాడు చాలాదవ్వులో ఉన్నాడు. (ప్రకృతి పదాన్ని గుర్తించండి) ( )

ఎ) దాపరికం  బి) దూరం  సి) దన్ను  డి) దాపు

32. ప్రస్తుతం అత్యంత వేగంగా విజ్ఞానాన్ని సంపాదించాలి. (పదాన్ని విడదీయండి) ( )

ఎ) అత్య+అంత  బి) అతి+అంత

సి) అతి+యంత  డి) అతి+ఎంత

33. సీత సెలవిచ్చి వచ్చింది. (గీతగీసిన పదం ఏ సంధి) ( )

ఎ) అత్వసంధి  బి) ఇత్వసంధి  సి) ఉత్వసంధి  డి) త్రికసంధి

34. పెద్దలపై పిల్లలకు భయభక్తులు ఉండాలి. (విగ్రహవాక్యము గుర్తించండి.) ( )

ఎ) భయముయొక్కభక్తి  బి) భయమును, భక్తియును

సి) భయముచేత భక్తి  డి) భక్తివల్ల భయము

35. నవరసములున్న కావ్యమే ఉత్తమ కావ్యం. (సమాసం పేరు గుర్తించండి) ( )

ఎ) ద్విగుసమాసం  బి) ద్వంద్వ సమాసం

సి) రూపక సమాసం  డి) షష్ఠీతత్పురుష సమాసం

[ Contd...3

www.tlmall.com

36. తెల్లని పాలు అమృతంతో సమానం. (ఏ భాషాభాగమో గుర్తించండి) ( )

ఎ) క్రియ
బి) నామవాచకం
సి) విశేషణం
డి) అవ్యయం

37. రమ అన్నం తిని పాఠశాలకు వెళ్ళింది.
(ఈ వాక్యంలో అసమాపక క్రియను గుర్తించండి) ( )

ఎ) రమ బి) అన్నం సి) తిని డి) వెళ్ళింది

38. ఈ క్రింది వానిలో తృతీయా విభక్తి ప్రత్యయములు గుర్తించండి. ( )

ఎ) డు, ము, వు, లు
బి) చేతన్, చేన్, తోడన్, తోన్
సి) కొఱకున్, కై
డి) వలనన్, కంటెన్, పట్టి

39. పాపం వలన భయం కలుగుతుంది.
(గీతగీసిన ప్రత్యయం ఏ విభక్తికి చెందినది) ( )

ఎ) పంచమీ బి) ప్రథమా సి) ద్వితీయా డి) చతుర్థీ

40. ఆహా! ఆమె నాట్యం అద్భుతం (గీతగీసిన పదం ఏ భాషాభాగమో గుర్తించండి.) ( )

ఎ) నామవాచకం బి) క్రియ సి) అవ్యయం డి) విశేషణం

41. కృష్ణుడు ఇంగ్లీషు పుస్తకం, పెన్సిలు కొనుక్కున్నాడు. (ఏ వాక్యమో గుర్తించండి) ( )

ఎ) సామాన్య వాక్యం
బి) సంయుక్త వాక్యం
సి) సంశ్లిష్ట వాక్యం
డి) అసమాపక వాక్యం

ఈ క్రింది వానికి సొంత వాక్యాలలో రాయండి.

42. కంటతడిపెట్టు: ____________________

____________________

43. విలసిల్లు: ____________________

____________________

www.tirumala.com